క్లుప్తంగా

రికార్డుల పరిశీలన



సూచనలు చేస్తున్న సీఈవో నరేందర్

మంథని: మంథని మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని శుక్రవారం జెడ్పీ సీఈవో కాకర్ల నరేందర్ సందర్శించారు. రికార్డులను పరిశీలించిన సీఈవో రాబోయే సర్పంచ్ ఎన్నికలపై సిబ్బందికి సూచనలు చేశారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండండి



పరిశీలిస్తున్న చైర్‌పర్సన్ పెండ్రు రమ

మంథని: సీజనల్ వ్యాధుల బారిన పడకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పెండ్రు రమ కోరారు. మున్సిపల్ పరిధిలోని శ్రీపాదకాలనీ, చైతన్యపురి, పదో వార్డులను ఆమె సందర్శించారు. నిల్వ నీటిని తొలగించారు. అవసరమున్న ప్రదేశాల్లో ఆయిల్ బాల్స్ బ్లీచింగ్ చల్లించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ సీపతి బానయ్య, కమిషనర్ గుట్టల మల్లికార్జున్, కౌన్సిలర్ గుండా విజయలక్ష్మి ఉన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి



భోజనాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీవో అలీం

రామగుండం: విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎంపీడీవో అలీం సూచించారు. అంతర్గాం మండల పరిధిలోని టీటీఎస్ అంతర్గాం జెడ్పీహెచ్ఎస్ హైస్కూల్‌లో మధ్యాహ్న భోజన నాణ్యత, సరఫరాను శుక్రవారం ఆయన పరిశీలించారు. నాణ్యమైన భోజనం అందిస్తున్నారా అనే విషయమై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా పంచాయతీ ఎన్నికల్లో భాగంగా పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు.

పీఆర్‌టీయూ మండల కార్యవర్గం ఎన్నిక



ఎన్నికైన మండల కార్యవర్గం

సుల్తానాబాద్‌రూరల్: మండలంలోని గర్రెపెల్లి జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో శుక్రవారం పీఆర్‌టీయూ మండల కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వై.మహేశ్వర్, ప్రధాన కార్యదర్శిగా జి.కోటేశ్వర్‌రావు, అసోసియేట్ అధ్యక్షుడిగా శివశరణం, మహిళా అధ్యక్షురాలిగా కె.సమత, మండల కార్యదర్శిగా కుమారస్వామి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు కర్రు సురేశ్, ప్రధాన కార్యదర్శి గండు కృష్ణమూర్తి మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పీఆర్‌టీయూ కృషి చేస్తుందన్నారు. మండల నూతన కార్యవర్గాన్ని వారు అభినందించారు. అనంతరం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిని, నూతన కార్యవర్గాన్ని సభ్యులు సన్మానించారు.

అక్రమ నిర్మాణాలను కూల్చివేయాలి

మంథని: నియోజకవర్గంలో కబ్జాకు గురైన చెరువులు, కుంటలు, ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లను ప్రభుత్వం తక్షణమే స్వాధీనం చేసుకోవాలని ఆర్డీవో హనుమానాయక్ ప్రజా సంఘాల నాయకులు వినతిపత్రం అందించారు. అక్రమ నిర్మాణాలను కూల్చివేయాలన్నారు. బెజ్జంకి డిగంబర్, బూడిద తిరుపతి ఉన్నారు.

ఆమె నేత్రాలు సజీవం

కోల్‌సిటీ: గోదావరిఖని పవర్‌హౌస్ కాలనీకి చెందిన తోట పోచమ్మ(78) గురువారం సాయంత్రం అనారోగ్యంతో మృతి చెందింది. కాగా బీజేపీ నాయకుడు కందుల పోశం అవగాహన మేరకు శుక్రవారం ఆమె నేత్రాలను దానం చేశారు. సదాశయ ఫౌండేషన్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి కే.ఎస్.వాసు ఆధ్వర్యంలో శుక్రవారం మృతురాలి నేత్రాలను ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంకు సీనియర్ టెక్నీషియన్ సతీశ్‌కుమార్ సేకరించి హైదరాబాద్‌కు తరలించారు. కుటుంబ సభ్యులను ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు శ్రవణ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, గౌరవ అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, ముఖ్య సలహాదారులు రమేశ్, కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి, రాజిరెడ్డి, చంద్రమౌళి, రామగుండం లయన్స్ క్లబ్ అధ్యక్షుడు పి.మల్లికార్జున్, కార్యదర్శి ఎల్లప్ప, కోశాధికారి గోవర్ధన్ అభినందించారు.

గ్రామాల్లో ఓటరు జాబితా తయారీ

- బూత్ లెవల్ అధికారిగా కార్యదర్శులు

సుల్తానాబాద్: సుల్తానాబాద్ మండలం కాట్నపల్లిలో బీఎల్వోలు ఓటరు జాబితాలో ఉన్న వార్డుల వారీగా విభజన చేసే పనిలో నిమగ్నమయ్యారు. గ్రామంలో వార్డుల వారీగా ఓటర్ల జాబితా తయారు చేయాలని అధికారుల ఆదేశానుసారం సిద్ధం చేస్తున్నారు. మార్పులు చేర్పులతో పాటు బదిలీలు, మరణించిన వారి పేర్లను తొలగిస్తున్నట్లు బీఎల్‌వోలు తెలిపారు.

బూత్ లెవల్ అధికారిగా కార్యదర్శులు..

గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బూత్ లెవల్ అధికారిగా పంచాయతీ కార్యదర్శులను నియమించారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో కార్యదర్శులు గ్రామాల వారీగా ఓటర్ల జాబితా రూపొందించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, గత పంచాయతీ ఎన్నికల్లో చేపట్టిన వార్డుల విభజన జాబితాపై అవగాహన కల్పించారు. రెండు రోజుల నుంచి ఎంపీడీవో కార్యాలయంలో ఓటర్ల జాబితాను వార్డుల వారీగా ఆన్‌లైన్ ద్వారా జిల్లా పంచా యతీ కార్యాలయానికి పంపిస్తున్నారు. ఒకే కుటుంబంలోని ఓటర్లంతా ఒకే వార్డులో ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఒక వార్డులో నివాసం మరో వార్డులో ఓటు ఉంటే వాటిని గుర్తించి వారి వార్డులోనే ఓటు ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు అధికారులు పేర్కొన్నారు.



సుల్తానాబాద్ మండలం కాట్నపల్లిలో వార్డుల విభజనలో బీఎల్‌వోలు

వార్డుల వారీగా జాబితా



గ్రామపంచాయతీ ఎన్నికల కోసం గ్రామం, వార్డుల వారీగా ఓటర్ల జాబితాను తయారు చేయాలని ఆదేశాలు వచ్చాయి. ఇప్పటికే బీఎల్‌వోల సమావేశం నిర్వహించాం. గ్రామాల నుంచి ఎంపీడీవో కార్యాలయంలో సిబ్బంది ఓటర్ల జాబితాలో మార్పులు చేర్పులు, బదిలీలు, మరణించిన వారి పేరు తొలగింపు వార్డులను తయారు చేసే పనిలో నిమగ్నం అయ్యారు.

– దివ్యదర్శన్‌రావు, ఎంపీడీవో, సుల్తానాబాద్

ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చాలి



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే చందర్

గోదావరిఖని: కాంగ్రెస్ పార్టీ ప్రజలకిచ్చిన ఎన్నికల హామీలు నెరవేర్చాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ డిమాండ్ చేశారు. స్థానిక ప్రధాన చౌరస్తా సమీపంలో శుక్రవారం బీఆర్ఎస్ ఆఫీస్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలకిచ్చిన హామీలపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమాధానం చెప్పాలన్నారు. రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ అమలుకాలేదని, వృద్ధులకు రూ.4వేల పింఛన్, మహిళలకు నెలకు రూ.2,500, విద్యార్థులకు స్కూటీలు, రైతులకు రైతు భరోసా పెంపు లాంటి హామీల అమలు కోసం ప్రజలందరూ ఎదురుచూస్తున్నారన్నారు. జెన్‌కో ఉద్యోగులు కోరిన విధంగా జెన్‌కో ద్వారా 800 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ నిర్మాణం చేపట్టాలని కోరారు. నాయకులు ఆముల నారాయణ, గాదెం విజయ, బొడ్డు రవీందర్, మెతుకు దేవరాజ్, పిల్లి రమేశ్, చల్లగురుగుల మొగిలి, నూతి తిరుపతి, తోకల రమేశ్ పాల్గొన్నారు.

ఉద్యోగ విరమణ సన్మానం



విరమణ పొందిన అధికారులతో సీపీ శ్రీనివాస్

గోదావరిఖని: పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో పనిచేస్తూ ఉద్యోగ విరమణ పొందిన జన్నారం ఎస్సై సర్కార్ సాబ్, మంథని హెడ్‌కానిస్టేబుల్ వి.శంకరయ్యను శుక్రవారం రామగుండం సీపీ ఎం.శ్రీనివాస్ సన్మానించారు. కమిషనరేట్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సన్మానించి జ్ఞాపిక బహూకరించారు.

సమాజాభివృద్ధిలో విద్యార్థులదే తొలిమెట్టు



విద్యార్థులతో కందుల సంధ్యారాణి

జ్యోతినగర్: సమాజాభివృద్ధిలో విద్యార్థులదే తొలిమెట్టు అని బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కందుల సంధ్యారాణి అన్నారు. ఎన్టీపీసీ రామగుండం సింధూర కళాశాల రోడ్డులోని బచ్‌పన్ స్కూల్‌లో శుక్రవారం నిర్వహించిన ఇన్వెస్ట్యూచర్ వేడుకలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. చిన్న తరగతుల్లోనే నైపుణ్యం, కమ్యూనికేషన్ డెవలప్‌మెంట్ కోసం ఇన్వెస్ట్యూచర్ వేడుక విద్యార్థులకు ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. యువ నాయకులను గుర్తించి, సాధికారత కల్పించడం, బాధ్యతాయుత భావాలను పెంపొందించడం, సామర్థ్యాన్ని పెంపొందించడానికి మంచి వేదికగా పనిచేస్తాయని వెల్లడించారు. అనంతరం పాఠశాలలో వివిధ విభాగాలకు లీడర్లుగా నియమింపబడిన లీడర్స్ స్కూల్ హెడ్ బాయ్ పి.స్నితిక్, హెడ్ గర్ల్ బి.హృదయ, స్పోర్ట్స్ కెప్టెన్ యశిక, వైస్ కెప్టెన్ అవంకిత్‌కు బ్యాడ్జీలు అందించి అభినందించారు. పాఠశాల డైరెక్టర్ శ్రీధర్–లావణ్య, ప్రిన్సిపాల్ ఆయేషా, రాజయ్య, టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

చెక్కు అందజేత



చెక్కు అందజేస్తున్న సీపీ శ్రీనివాస్

గోదావరిఖని: హెడ్‌కానిస్టేబుల్ కుటుంబానికి రామగుండం సీపీ ఎం.శ్రీనివాస్ శుక్రవారం భద్రత చెక్కు అందజేశారు. సీపీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో దేవాపూర్ పోలీస్‌స్టేషన్‌లో పనిచేసిన హెడ్‌కానిస్టేబుల్ కె.వెంకటరమణారెడ్డి అకాల మరణం పొందాడు. కాగా అతడి భార్య వెంకటతులసికి రూ.7.98లక్షల చెక్కును సీపీ చేతుల మీదుగా అందజేశారు. అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి.రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్రరావు, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, ఏవో అశోక్‌కుమార్ పాల్గొన్నారు.

పరిశుభ్రతతో ఆరోగ్యం

జూలపల్లి: విద్యార్థినులు పౌష్టికాహారం తీసుకోవడంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని మండల వైద్యాధికారి సంపత్‌రెడ్డి సూచించారు. మండలంలోని తేలుకుంట కస్తూర్బా బాలికల విద్యాలయంలో శుక్రవారం వైద్యశిబిరం నిర్వహించారు. ఏఎన్‌ఎంలు అనంతరావ్, ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఎంపీ, పీఎంపీల నిరసన

జూలపల్లి: గ్రామీణ ప్రాంతాల్లో ప్రథమ చికిత్స అందించే ఆర్ఎంపీ, పీఎంపీ వైద్యులను చికిత్స చేయకుండా అధికారులు కేసు నమోదు చేయడాన్ని నిరసిస్తూ శుక్రవారం మండల వ్యాప్తంగా ఆర్ఎంపీ, పీఎంపీలు బంద్ పాటించారు. సుల్తానాబాద్‌లో నిర్వహించిన నిరసన సభకు మండలం నుంచి వైద్యులు తరలివెళ్లి మద్దతు ప్రకటించారు. బంద్‌లో సంఘం మండల అధ్యక్షుడు చిగురు రవీందర్‌రెడ్డి, గౌరవాధ్యక్షుడు ఐల రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి పోచాలు, సభ్యులు సత్యం, సమీర్, కనుకయ్య, మహేందర్, రాజమౌళి, నరేశ్ పాల్గొన్నారు.



యైటింక్లయిన్‌కాలనీ: పూజల్లో మహిళలు



కాల్వశ్రీరాంపూర్: కుంకుమ పూజల్లో మహిళలు

కుంకుమ పూజలు

యైటింక్లయిన్‌కాలనీ: రామగుండం కార్పొరేషన్ యైటింక్లయిన్‌కాలనీ అల్లూరు గ్రామంలోని శ్రీసంతోషిమాత ఆలయంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా కుంకుమ పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఉదయం అమ్మవారి మూలవిరాట్‌కు ఫల పంచామృతాలతో అభిషేకాలు చేసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అర్చకులు భక్తులకు హారతి, ప్రసాదాలు అందజేశారు.

వాసవీ ఆలయంలో..

కాల్వశ్రీరాంపూర్: కాల్వశ్రీరాంపూర్ వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో శ్రావణ శుక్రవారం పురస్కరించుకుని శుక్రవారం ఆర్యవైశ్య సంఘం నేతృత్వంలో మహిళలు కుంకుమ పూజలు చేశారు. ఆలయ ప్రాంగణంలో దీపాలు వెలిగించారు.

కలెక్టర్‌కు ఫిర్యాదు

రామగిరి: మండలంలోని రత్నాపూర్ గ్రామ పంచాయతీలో డీటీసీపీ అనుమతి లేకుండా వ్యవసాయ భూమిని ప్లాట్‌లుగా మార్చి విక్రయిస్తున్నారని శుక్రవారం కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు గ్రామస్తుడు కండె పోచం తెలిపారు. దాదాపు 5 ఎకరాల వ్యవసాయభూమిని డీటీసీపీ అనుమతి లేకుండా విక్రయిస్తున్నారని ఆరోపించారు.

సంక్షిప్త వార్తలు

● ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట

జ్యోతినగర్: ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేస్తుందని ఉమ్మడి రామగుండం మండలం విద్యాధికారి అరెపల్లి రాజయ్య అన్నారు. ఎన్టీపీసీ రామగుండం జెడ్పీ హైస్కూల్ క్రీడా మైదానంలో శుక్రవారం మూడురోజులుగా నిర్వహిస్తున్న 68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడాపోటీల ముగింపు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అంతర్గాం, పాలకుర్తి మండలాలతో పాటు రామగుండం ఈస్ట్, వెస్ట్ జోన్ల లో ఎస్‌జీఎఫ్ జిల్లాస్థాయి క్రీడాకారుల ఎంపిక జరిగిందని తెలిపారు. అండర్–14, 17లో విజేతలుగా నిలిచిన క్రీడకారులు జిల్లాస్థాయి పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు. జోనల్ సెక్రటరీ లక్ష్మణ్, జోనల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ శోభారాణి, వ్యాయామ ఉపాధ్యాయుడు జావిద్ పాల్గొన్నారు.

● తహసీల్దార్‌కు వినతి

ఎలిగేడు: గ్రామాల్లో పేదలకు నిత్యం అందుబాటులో ఉంటూ వైద్యసేవలు అందించే ఆర్ఎంపీ, పీఎంపీలపై దాడులు చేస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారని వాపోయారు. గ్రామాల్లో ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రథమ చికిత్స చేయడానికి అవకాశం కల్పించాలని కోరుతూ శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఆర్ఎంపీ, పీఎంపీల పెద్దపల్లి డివిజన్ అధ్యక్షుడు అట్టెపల్లి కనుకయ్య, మండల అధ్యక్షుడు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ముప్పిడి కనుకయ్య, కొండ సంపత్, రాజమల్లయ్య, నరేశ్, చిరంజీవి, స్వామి, గర్రెపల్లి రాజేశం పాల్గొన్నారు.

● ఆయన నేత్రాలు సజీవం

యైటింక్లయిన్‌కాలనీ: ఆర్జీ–2ఏరియాలో సింగరేణి సెక్యూరిటీ గార్డుగా విధులు నిర్వహిస్తున్న నల్లవెల్లి కనకయ్య గురువారం గుండెపోటుతో మృతి చెందాడు. ఆయన కుటుంబ సభ్యులు మృతుడి నేత్రాలను దానం చేయడానికి ముందుకు వచ్చారు. సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం టెక్నీషియన్ సతీశ్ నేత్రాలను సేకరించి హైదరాబాద్‌లోని ఎల్వీ ప్రసాద్ ఐబ్యాంకుకు తరలించారు. కుటుంబ సభ్యులను ఫౌండేషన్ సభ్యులు అభినందించారు. జూనియర్ ఇన్‌స్పెక్టర్ యాదగిరి, సెక్యూరిటీ సిబ్బంది ఉన్నారు.

● సమస్యలు పరిష్కరించాలి

జ్యోతినగర్: రామగుండం కార్పొరేషన్ మూడో డివిజన్‌లోని మేడిపల్లి గ్రామస్తుల సమస్యలు పరిష్కరించాలని కార్పొరేటర్ కుమ్మరి శ్రీనివాస్ అన్నారు. డివిజన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. చాలా ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీని వెంటనే అమలు చేయాలని కోరారు.

● ట్రేడ్ లైసెన్స్ షాపులపై చర్య తీసుకోండి

మంథని: మున్సిపల్ పరిధిలో ట్రేడ్ లైసెన్స్ లేకుండా నిర్వహిస్తున్న వైన్, బార్ అండ్ రెస్టారెంట్లపై చర్యలు తీసుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గణేశ్ కోరారు.

● బీసీ యువతకు ఉపాధి కల్పించండి

పెద్దపల్లిరూరల్: బీసీ నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని బీసీ సంక్షేమ సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పడాల రవీందర్‌గౌడ్ కోరారు.

● అక్రమ నిర్మాణాలను ఆపండి

మంథని: మున్సిపాలిటీ పరిధిలోని స్థలాల్లో జరుగుతున్న అక్రమ నిర్మాణాలను వెంటనే నిలిపివేయాలని పుల్లె అనిల్ కోరారు. ఆక్రమణ దారులు హెచ్చరికలు, సూచనలు బేఖాతరు చేస్తున్నారని, ఫిర్యాదు చేస్తే నోటీసులు తీసుకొని ఆపినట్లే చేసి మళ్లీ నడిపిస్తున్నారని ఆరోపించారు. అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని చర్యలు తీసుకోవాలని కోరారు.

● చికిత్స పొందుతూ జీపీ కార్మికుడి మృతి

సుల్తానాబాద్‌రూరల్: మండలంలోని తొగర్రాయి పంచాయతీ పారిశుధ్య కార్మికుడు క్యాదాసి రాజమల్లు(67) చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ఎస్సై శ్రావణ్‌కుమార్ వివరాల ప్రకారం రాజమల్లు గత నెల 13న గ్రామంలో పిచ్చిమొక్కలకు గడ్డి మందు స్ప్రే చేస్తుండగా అస్వస్థతకు గురయ్యాడు. చికిత్స కోసం కుటుంబ సభ్యులు సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం కరీంనగర్‌కు తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతి చెందాడు. మృతుడి భార్య నర్సమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్సై పేర్కొన్నారు. మృతుడికి భార్య, కుమారుడు ఉన్నారు.

● రాజన్నను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే

పెద్దపల్లిరూరల్: వేములవాడ రాజరాజేశ్వరస్వామిని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి శుక్రవారం కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. కోడెల మొక్కు చెల్లించారు.

● రేషన్‌కార్డు లేని రైతుల గుర్తింపు

ఓదెల: మండలంలో రేషన్‌కార్డులు లేని 998 మంది రైతులను గుర్తించినట్లు మండల వ్యవసాయాధికారి భాస్కర్ వెల్లడించారు. మండలంలోని 22 గ్రామాల్లో రైతు రుణమాఫీ పొందని, రేషన్‌కార్డు లేని రైతులను గుర్తించినట్లు శుక్రవారం ఏవో తెలిపారు. రుణమాఫీ కాని, రేషన్‌కార్డులు లేని రైతులు వెంటనే దరఖాస్తు చేసుకొని మండలకేంద్రంలోని రైతువేదికలో ఇవ్వాలన్నారు. ప్రస్తుతం 998 మంది రైతుల వివరాలను రుణమాఫీ కోసం యాప్‌లో నమోదు చేసినట్లు ఏవో పేర్కొన్నారు.

● రుణమాఫీ దరఖాస్తుల స్వీకరణ

ఎలిగేడు: మండలంలోని ముప్పిరితోటలో 36 మంది, లోకపేటలో 25 మంది రైతుల నుంచి దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు పేర్కొన్నారు.

సుల్తానాబాద్: మండల కేంద్రంలోని వ్యవసాయ కార్యాలయంలో శనివారం రుణమాఫీ కాని వారి నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి డేవిడ్ రాజు తెలిపారు. మండలంలోని కాట్నపల్లి, గట్టెపల్లి, నీరుకుల్ల, పూసాల రైతులు వినియోగించుకోవాలని కోరారు.

రామగిరి: మండలంలోని పన్నూర్, ఆదివారంపేట గ్రామాలకు చెందిన రుణమాఫీ దరఖాస్తులను శుక్రవారం ఏవో చిందం శ్రీకాంత్ స్వీకరించారు.

కమాన్‌పూర్: పంట రుణామాఫీ కాని రైతులు సంబంధిత అధికారులకు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి రామకృష్ణ అన్నారు. మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం దరఖాస్తులు తీసుకున్నారు.



పెద్దపల్లిరూరల్: కమాన్‌పూర్ మండలంలోని పెంచికల్‌పేటలో సింగరేణి యజమాన్యం భూనిర్వాసితులకు కేటాయించిన ప్లాట్లలో డ్రైనేజీలు లేక ఖాళీస్థలాల్లో పిచ్చిమొక్కలు పెరిగి పాములు, ఇతర క్రిమికీటకాలతో ప్రమాదాలు పొంచి ఉన్నాయి. అధికారులు ఈ ప్రాంతంలో అవసరమైన చర్యలు తీసుకుని ప్రజల ఇబ్బందులు దూరం చేయాలి. – పల్లె నారాయణ, పెంచికల్‌పేట

భద్రతా ఏర్పాట్లపై సమీక్ష



ఎస్ఈతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఠాకూర్

రామగుండం: డిప్యూటీ సీఎం, ఆర్థికశాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క రామగుండం బీ–థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని సందర్శించనున్న నేపథ్యంలో శుక్రవారం రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్‌ఠాకూర్ వేర్వేరుగా భద్రతా ఏర్పాట్లపై సమీక్షించారు. ట్రాఫిక్ నిబంధనలు, డిప్యూటీ సీఎం పర్యటించే ప్రాంగణాలు తదితర అంశాలపై బీ–థర్మల్ జెన్‌కో సూపరింటెండెంట్ ఇంజనీర్ పి.విజేందర్‌తో వేర్వేరుగా చర్చించారు.

కొత్త గనులతోనే సింగరేణికి భవిష్యత్

గోదావరిఖని: సింగరేణిలో కొత్తగనుల ఏర్పాటుతోనే సంస్థకు భవిష్యత్ ఉంటుందని సీఐటీయూ ప్రధాన కార్యదర్శి మంద నర్సింహారావు అన్నారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బొగ్గుగనుల వేలానికి తమ యూనియన్ వ్యతిరేకమైనప్పటికీ ప్రస్తుత పరిస్థితుల్లో సంస్థకోసం కొత్తగనులు అవసరమన్నారు. 29న నిర్వహించిన జాతీయ సంఘాల సమావేశంలో తమ వైఖరి స్పష్టం చేశామన్నారు. రెండేళ్ల కాలపరిమితితో కూడిన గుర్తింపు పత్రం అందజేయాలని, లేనిపక్షంలో పాత ఎన్నికలను రద్దు చేసి కొత్తగా ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు 250గజాల స్థలం కేటాయించి సొంతింటి పథకం అమలు చేయాలని కోరారు. నాయకులు శ్రీనివాస్, గౌస్, నరహరి, దేవేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

మహిళలకు వృత్తివిద్యా కోర్సులు ప్రారంభం



ప్రారంభిస్తున్న జీఎం ఎల్‌వీ సూర్యనారాయణ

గోదావరిఖని: సింగరేణి సంస్థ రామగుండం డివిజన్–2 ఏరియాలో మహిళలకు వృత్తి విద్యా కోర్సులను జీఎం ఎల్‌వీ సూర్యనారాయణ శుక్రవారం ప్రారంభించారు. యైటింక్లయిన్‌కాలనీ కమ్యూనిటీ హాలులో జరిగిన కార్యక్రమంలో ఉచిత టైలరింగ్, ఫ్యాషన్ డిజైనింగ్ కంప్యూటర్ కోర్సుల శిక్షణ ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు జీగురు రవీందర్, డీజీఎం పర్సనల్ రాజేంద్రప్రసాద్, సెక్యూరిటీ ఆఫీసర్ షరీఫ్ మహమ్మద్, డీవైపీఎం వేణుగోలపాల్, స్పోర్ట్స్ సూపర్‌వైజర్ నరేందర్ రెడ్డి, సేవా కోఆర్డినేటర్ దేవారెడ్డి పాల్గొన్నారు.

సింగరేణికి రావాల్సిన బకాయిలు చెల్లించాలి



మాట్లాడుతున్న ఎల్లాగౌడ్

గోదావరిఖని: సింగరేణి సంస్థకు రావాల్సిన బకాయిలు ప్రభుత్వం వెంటనే చెల్లించేలా చూడాలని సింగరేణి పర్యటనకు వస్తున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను ఏఐటీయూసీ నేత మడ్డి ఎల్లాగౌడ్ కోరారు. యూనియన్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈప్రాంతంలో కొత్త గనులు ప్రారంభించి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. లాభాలు ప్రకటించి అందులో 35శాతం కార్మికుల వాటాగా చెల్లించాలన్నారు. నాయకులు దొంత సాయన్న, ఎం.చక్రపాణి, బండారి శ్రీనివాస్, కారంపూడి వెంకన్న, దాసరి శ్రీనివాస్, నంది నరేశ్, ఎర్రల రాజయ్య, పడాల కనకరాజు, బూడిద మల్లేశ్, గంగారపు చంద్రయ్య, ఆర్.రాజేశ్వరరావు, చెప్యాల మహేందర్‌రావు, సుదర్శన్, రమేశ్‌కుమార్ పాల్గొన్నారు.

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి



కాల్వశ్రీరాంపూర్: మల్యాల మోడల్ స్కూల్లో అవగాహన కల్పిస్తున్న ఏఎస్సై నీలిమ

గోదావరిఖనిటౌన్: మహిళల భద్రత, రక్షణ చర్యలపై షీ టీం సభ్యులు శుక్రవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థినులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీం ఏఎస్సై మల్లన్న, ఉమెన్ కానిస్టేబుల్ స్నేహలత మాట్లాడారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సాంబశివరావు అధ్యక్షతన వహించిన ఈ కార్యక్రమంలో ఉమెన్ ఎంపవర్‌మెంట్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ జి.శారద, కళాశాల ఎన్‌సీసీ ఆఫీసర్ బి.తిరుపతి, కోఆర్డినేటర్ డాక్టర్ సుబ్బారావు పాల్గొన్నారు.

సైబర్ క్రైమ్‌పై అప్రమత్తంగా ఉండాలి

కాల్వశ్రీరాంపూర్: మండలంలోని మల్యాల మోడల్ స్కూల్లో సైబర్ క్రైమ్, నేరాల నియంత్రణపై పోలీసుశాఖ నేతృత్వంలో ఏఎస్సై నీలిమ శుక్రవారం విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రిన్సిపాల్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

జూలపల్లి: మండల కేంద్రంలో యువకులకు పలు అంశాలపై కౌన్సెలింగ్ నిర్వహించారు. హెడ్ కానిస్టేబుల్ శ్రావణ్‌కుమార్, పీసీలు మనోహర్, అత్తారోద్దీన్, శ్రీనివాస్ ఉన్నారు.

ఎల్‌వోసీ మంజూరు

కమాన్‌పూర్: మండలంలోని గుండారానికి చెందిన శేఖర్‌కు శుక్రవారం రూ.లక్ష విలువైన ఎల్‌వోసీ మంజూరు చేశారు. శేఖర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడడంతో వైద్య ఖర్చుల కోసం మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును కలిసి విన్నవించారు. మంత్రి ఎల్‌వోసీ మంజూరు చేయించారు.